క్లుప్తంగా

ఈత పోటీల్లో రాజిరెడ్డికి ప్రథమ బహుమతి



హన్మకొండ: హనుమకొండ సుబేదారిలోని వరంగల్ (ఆఫీసర్స్) క్లబ్‌లో నిర్వహించిన ఈత పోటీల్లో ఆ క్లబ్ జాయింట్ సెక్రటరీ చెరుకు వెంకటరాజిరెడ్డి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో వరంగల్ క్లబ్ కార్యదర్శి ఎం.రవీందర్ రెడ్డి, రోహిణి ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా రాజిరెడ్డి బహుమతి అందుకున్నారు.

మాజీ సైనికుడు రామిరెడ్డికి సన్మానం



హన్మకొండ: దేశ భద్రత కోసం మిలటరీలో 18ఏళ్లపాటు పని చేసిన హనుమకొండ గాంధీనగర్‌కు చెందిన జీ.రామిరెడ్డిని గాంధీనగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. గాంధీనగర్‌లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో రామిరెడ్డిని కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకట రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సట్ల సత్తయ్య, గౌరవ అధ్యక్షుడు నక్క లింగయ్య, కోశాధికారి జీ.అశోక్ అభినందించారు.

సభ్యుల సంక్షేమానికి కృషి



హన్మకొండ అర్బన్: సభ్యుల సంక్షేమానికి సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని కాకతీయ ఆపరేషన్ థియేటర్స్, అనస్తీషియా టెక్నీషియన్స్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్ల రాజేందర్, గుగులోతు రాజు అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన సంఘం తొలి సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం ఏర్పాటుకు సహకరించిన వైద్యులు, ఆస్పత్రుల యజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. సంఘంలోని ప్రతి సభ్యుడు నెలకు రూ.200 చొప్పున చెల్లించాలని, సంఘంలోని సభ్యులు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నప్పుడు బాధిత కుటుంబానికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మడిపల్లి రమేష్, బైరోజు శ్రీనివాస్, పసునూరి విజయ్, మేకల అశోక్, చిలుక దయాసాగర్, చిలుక రాజేందర్, మూల దయాసాగర్, రవీందర్, భిక్షపతి, కిరణ్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం



వరంగల్: వరంగల్ కూరగాయల మార్కెట్‌లో తెలంగాణ పాడుపు, మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార లిమిటెడ్ సాయంతో మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మార్కెట్ కమిటీ చైర్మన్ దిడ్డి భాగ్యలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలేరు గాంధీ, పాపని భాస్కర్, కృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ ఎన్నిక

వరంగల్: వరంగల్ పట్టణం దేశాయిపేట గణేష్‌నగర్ ఆది మహాలక్ష్మి గోదా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఎన్నిక విజయ భాస్కర్ రావు, కైలాసం, ఉపేందర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా కోరల్ల దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కల్లూరి రాఘవులు, కోశాధికారిగా బాడ్ల మోహన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రేగొండ సామ ఎన్నికయ్యారు.

అంధుల పాఠశాలకు బియ్యం అందజేత



దేశాయిపేట: వరంగల్ ఆటోనగర్‌లోని లూయిస్ బ్రెయిలీ అంధుల పాఠశాలకు ఎల్‌బీనగర్‌లోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ బండారి కిరణ్‌కుమార్ మంగళవారం 50కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యాసంస్థల అధిపతి దివంగత బీఎస్.రావు జయంతిని పురస్కరించుకొని బియ్యం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ మహేష్, డీన్ రంజిత్, వెంకటేష్, జనార్దన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా



బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో వందన సమర్పణ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



హనుమకొండలోని జెడ్పీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్



వరంగల్ డీసీసీబీ కార్యాలయంలో వందన సమర్పణ చేస్తున్న చైర్మన్ మార్నేని రవీందర్ రావు, తదితరులు



అమరవీరుల స్తూపం వద్ద భారీ జెండాతో విద్యార్థులు, యువత

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నగరవ్యాప్తంగా ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, ఆయా సంఘాల కార్యాలయాలు, విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రధాన కూడళ్లు, వీధుల్లో జాతీయ పతాకాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా పలు రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



వరంగల్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో..



పింగిళి మహిళా కళాశాలలో జాతీయ గీతం ఆలపిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు



నిట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధీ, తదితరులు



కుడా కార్యాలయంలో చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా



హసన్‌పర్తిలో స్వాతంత్య్ర వేడుకలు



డీసీసీ భవన్‌లో కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, నాయకులు



హనుమకొండ సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్‌రావు, తదితరులు



కాజీపేట రహమత్ నగర్‌లో జెండా ఎగురవేసిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



రామన్నపేట తాపీ మేస్త్రీల సంఘం భవనంలో వందనం సమర్పిస్తున్న నాయకులు



కాజీపేట: సోమిడిలో జెండా ఎగురవేస్తున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డి



మామునూరు పీటీసీలో జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, సిబ్బంది



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య



ఖిలా వరంగల్: విద్యానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సిద్దం రాజు



హనుమకొండ 5వ డివిజన్ పరిధిలో స్వాతంత్య్ర వేడుకల్లో మున్నూరుకాపు సంఘం బాధ్యులు



వరంగల్ ఆర్ఎన్‌టీ రోడ్డులో మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు



మడికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు



వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ కాశిబుగ్గ బ్రాంచ్‌లో..



జెండాతో చిన్నారి



ప్రెస్ క్లబ్‌లో జెండా ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు వేముల నాగరాజు, పాల్గొన్న కమిటీ సభ్యులు, జర్నలిస్టులు



కాజీపేట బాపూజీనగర్‌లోని ఆపిల్ ప్లే స్కూల్‌లో..



మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రంలో జెండావిష్కరణ



ఖిలా వరంగల్ మామునూరు కృష్ణవేణి టీఎస్ఎస్పీ నాలుగవ బెటాలియన్ హైస్కూల్‌లో..



వరంగల్ శంభునిపేట మైనారిటీ గురుకులంలో..



భద్రకాళి దేవాలయంలో..

పాఠశాలకు రూ.30 లక్షల విరాళం

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం చింతగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఓ దాత ముందుకు వచ్చి రూ.30 లక్షలు విలువైన అభివృద్ధి పనులు చేపట్టారు. పాఠశాలలో సుమారు రూ.18 లక్షల వ్యయంతో ఆధునాతన మరుగుదొడ్లు, రూ.10 లక్షల ఖర్చుతో కంప్యూటర్ ల్యాబ్, రూ.2 లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. 'హర్ష కన్‌స్ట్రక్షన్' సహకారంతో 'అన్యధా' ఫౌండేషన్ పర్యవేక్షణలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానిక బీజీఆర్ గార్డెన్ యజమాని బిల్లా గోపాల్‌రెడ్డి సతీమణి బిల్లా హేమలతారెడ్డి, వారి తనయుడు హర్షవర్ధన్‌రెడ్డిలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాల హెచ్‌ఎం కే.వాసంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, పుష్పలతారెడ్డి, పద్మ, మల్లేశం, భాస్కర్, జ్యోతి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న హేమలత

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



చిన్నారికి నోటు పుస్తకం అందజేస్తున్న రమేష్

ఖిలా వరంగల్: పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందిస్తూ అండగా ఉంటామని వరంగల్ ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మునుగోటి రమేష్ అన్నారు. ఈమేరకు వరంగల్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులతో కలిసి నోటుబుక్స్, స్టేషనరీని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి తోట నవీన్, అయిత మురళి, వజనపల్లి భిక్షపతి, శ్రీనివాస్, అశోక్, మునుగోటి రవి, నీలకంఠం, ఎల్గూరి శ్రీనివాస్, కేశెట్టి భాస్కర్, పట్వారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

హన్మకొండ చౌరస్తా: భారత స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వాకర్లకు బల్దియా కమిషనర్ రిజ్వాన్ బాషాతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి బహుమతులను మంగళవారం ప్రదానం చేశారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రోజూ నడక.. ఆరోగ్యానిస్తే, క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. పబ్లిక్ గార్డెన్ వాకర్స్ సంఘం అధ్యక్షుడు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాధ్యులు కుమారస్వామి, సీహెచ్.సారంగపాణి, భారతి, విజయ్, గాంధీ, రవి, గిరిజ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న మేయర్

మంత్రిని కలిసిన ఆర్‌బీఎస్‌కే సభ్యులు

ఎంజీఎం: సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును వరంగల్ ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి వారి సమస్యలను విన్నవించారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మోహన్‌రావు, అధ్యక్షుడు డాక్టర్ గుండా రవీందర్, కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి




కరీమాబాద్: భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాలని హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. వరంగల్ హెచ్‌ఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ముత్తిరెడ్డి కేశవరెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుని రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈనెల 26న జరగనున్న మహా బూత్ సమ్మేళనానికి అన్ని గ్రామాల అధ్యక్షులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, కార్పొరేటర్లు గురుమూర్తి శివకుమార్, లావుడ్య రవినాయక్, అశోక్, మల్లాడి తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, బన్న ప్రభాకర్, కుమారస్వామి, సతీష్‌బాబు, వెంకటేశ్వర్లు, వినోద్, యాకయ్య పాల్గొన్నారు.

భద్రకాళి దేవాలయంలో ప్రభుత్వ విప్ పూజలు

హన్మకొండ కల్చరల్: నగరంలోని భద్రకాళి దేవాలయాన్ని తెలంగాణ ప్రభుత్వ విప్ ప్రభాకర్ మంగళవారం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, ఆయనకు దేవాలయ అర్చకులు శేషవస్త్రాలు అందించి మహదాశీర్వచనం అందజేశారు.

ఆదిమూల గణపతికి విభూదితో అభిషేకం



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని ఆదిమూల గణపతికి విభూదితో మంగళవారం అభిషేకం నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు రాధాకృష్ణశర్మ పర్యవేక్షణలో శ్వేతార్కుడికి, సంతనాలింగేశ్వర స్వామికి అర్చనలు, అభిషేకాలు జరిపించారు. సిద్ధి బుద్ధి సమేత గణనాధుడికి నిత్య కల్యాణ వేడుకలను సాయికృష్ణ శర్మ జరిపించారు.

భారతీయులందరూ ఒక్కటే



కాజీపేట రూరల్: దేశంలో విభిన్న మతాలు ఉన్నప్పటికీ భారతీయులందరూ ఒక్కటేనని ఎలక్ట్రిక్ లోకోషెడ్ రైల్వే సీనియర్ డీఈఈ ప్రశాంత్‌కృష్ణసాయి, డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ సందీప్‌కుమార్ అన్నారు. రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ప్రశాంత్‌కృష్ణ, సందీప్‌కుమార్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, రాజయ్య, రాజేశ్వర్, మాధవ్, రవికిరణ్, ప్రవీణ్, ప్రశాంత్, రఘు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైయినేజీ పనులు ప్రారంభం

ఖిలా వరంగల్: వరంగల్ 39వ డివిజన్ ఏకశిలనగర్‌లో రూ.3కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైయినేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిద్దం రాజు, డివిజన్ అధ్యక్షుడు బోరిగం నర్సింగం, మోడెం ప్రవీణ్, కిషన్, ధనలక్ష్మి, అబ్దుల్, నాగరాజు, విజయ్, మనోహర్, రాజు, హరీశ్ పాల్గొన్నారు.